కష్ట సమయంలో ఒకరిని, అందునా స్నేహితులు అయినవారిని చేయి జాచి సహాయం అర్థించడం మానవసహజం. అయాచితంగా లభించిన దానిని అంగీకరించడమూ అలాంటిదే. ఒకరిని కోరక, కోరకనే లభించిన దానిని అంగీకరించక స్వశక్తి, స్వప్రయత్నం ఆధారంచేసుకొని జీవితసాగరం తరించడం అందరికీ అందుబాటులో ఉన్నది కాదు. కాని, దానితోనే ముడిపెట్టుకొని ఉన్నది జీవిత సాఫల్యం.

# పండుగ బహుమతి

కోమలాదేవి



ప్రశాంత వాతావరణమును ఛేదిస్తూ రివ్వుమని పెనుగాలి వీచింది. నిర్మల గదిలో పుస్తక పఠనంలో నిమగ్నమైన దల్లా లేచి కిటికీ దగ్గర కెళ్ళి నించుంది.

క్షణంక్రితం నిర్మలంగా ఉన్న ఆకాశంలో కారుమేఘాలు అల్లుకుపోతున్నాయి. మేఘావృతమైన ఆకాశం భయంకరమైన రూపం దాల్చింది. అంతలో చల్లని గాలి వీవటం మొద

శిట్టింది. నిర్మల తదేక దృష్టితో ఆకాశం వంక చూస్తూంది.

శాంతమ్మగారొచ్చి నిర్మల ప్రక్కలో నించుంది గాని నిర్మల అదేమీ గమనించలేదు. ఆమె కూతురివైపు చూచి మెల్లగా నవ్వింది. అప్పటికి గాని నిర్మల తల్లి రాకను గమనించలేదు.

"చూడమ్మా—కొద్ది సేపటిలో పెద్ద వర్షం వస్తుంది. కొన్ని క్షణాలముందు ప్రశాంతంగా నిర్మలంగాఉన్న ఆకాశాన్ని కారు మేఘాలు క్రమ్మినై. అలాగే మన హృదయాలు నిశ్చింతగా ఉన్నా మరొకనిమిషంలో తీరని ఆవేదనకైనా లోను కావచ్చు, లేదా సంతోషంతో నిండిపోవచ్చు. ఇలాంటి ప్రకృతి చూస్తుంటే....." శాంతమ్మ కూతురువైపు నిశ్చలంగా చూస్తూ మధ్యలోనే అందుకుంది. "నేనేమైనా కవయిత్రి ననుకున్నావా? నాకీ వాతావరణంతో పని లేదుగానీ నిర్మలా, ఆ హృదయంలో ఏదో మార్పు వస్తుందని అన్నావు చూడూ—అలాంటి దేదో నీలో కలుగుతుంది. నేనీ విషయాన్ని నీతో చెబితే ఆనందంతో ఉక్కిరి బిక్కిరైపోతావో—తీరని ఆవేదనతో కృంగిపోతావో" అంటూ నవ్వింది.

# పండుగ బహుమతి

తల్లి ధోరణికి నిర్మల ఆశ్చర్యపడింది. ఆ కబు రేమిటో అని ఆత్రంగా తల్లివైపు చూచింది.

"మరేమీ లేదు— పెళ్ళి విషయం....." నిర్మల తల్లి నిక చెప్పనివ్వలేదు. ముఖం చిట్లించింది. నిరుత్సాహంతో తల్లివంక చూచి అంది:

"చదువు పూర్తయ్యాక గానీ పెళ్ళి చేసుకోను" అని. శాంతమ్మ విస్తుపోయి కూతురువంక చూచింది. అంతలో చిటపట మంటూ చినుకులు పడటం ప్రారంభించినై. నిర్మల లోపలికెళ్ళి మంచంమీద కూర్చుని తిరిగి పుస్తకంలో తల దాచుకుంది. శాంతమ్మ కిటికీ మూసి కూతురు ప్రక్కలో కూర్చుంది. "బి. ఏ. పాసయ్యావుగా—ఇక పూర్తి చేయవలసిం దేముంది? చదువు కంతంలేదుగా? ఎం. ఏ. చేస్తానంటావా? సరే. నీ ఇష్టం. దీనికి మే మిద్దరం సమ్మతిస్తాము. గానీ కాస్త అబ్బాయి విషయం తెలిసికొని ఫొటో చూచాక, ఆ ఎం. ఏ. ను వాయిదా వెయ్యొచ్చు. అలా కాదంటావా అసలు ఎం. ఏ ను పూర్తిగా మర్చిపోవచ్చు" అంటూ మందహాసం చేసింది.

నిర్మల తల్లివైపు వింతగా చూచింది. బి. ఏ. లో చేరినప్పటినుంచి ఎం. ఏ. చేయాలన్న తన కోర్కె తలిదండ్రుల కెరుకే. తన కడ్డు వరూ చెప్పరు. పెళ్ళి విషయంలో బలవంత మేమీలేదు. వరుణ్ణి తాను స్వయంగా వెతుక్కోక పోయినా, తలిదండ్రులు చూచిన సంబంధాలలో ఏరుకునే అధికారం తనకుంది. తన ఇష్ట ప్రకారం అన్నీ జరుగుతున్నాయి. ఎవరో ఆ "అబ్బాయి" విషయం తెలిసికొన్నంత మాత్రాన తన కోరికకు భంగం కలుగుతుందా? తన హృదయం అంత చంచలమైంది కాదే? అయినా ఈ సంబంధాన్ని ఒప్పుకుని తీరుతా నన్న నమ్మకం తల్లి కెలా కల్గింది?

"అబ్బాయి ఎం. ఏ. ఫస్టుక్లాసులో పాసయ్యి బొంబాయిలో ఓ పెద్ద కంపెనీకి డైరెక్టరుగా ఉన్నాడు. చాల తెలివైనవాడట. అందగాడే..." హుషారుగా చెబుతూంది ఆమె.

"అందగాడని నీ కెలా తెలుసమ్మా?" అంది నిర్మల.

"ఫొటో చూచాను. నీవు తప్పక ఒప్పుకుంటావులే. ప్రసాద్, నళిని బావగారిని చూచి పాస్ చేశారు. పెళ్ళి త్వరగా చెయ్యమని ప్రసాద్ ఓ సలహా ఇచ్చాడు కూడా.


"వాళ్ళ మాటల కేంగానీ—మరి—నేను సమ్మతించకపోతే ఎలా?" అంది నవ్వుతూ. ఆ నవ్వు హేళనగా నవ్వినట్లు తోచింది శాంతమ్మగారికి. ఆమె ముఖం గంభీరమైంది. తదేక దృష్టితో కూతురిని చూస్తూ అంది; "ఈ సంబంధం మీ నాన్నగారికి, నాకు చాల ఇష్టమైనది. నీవు తప్పక సమ్మతించాలి. ఇక తిరుగేమీ లేదు. తలిదండ్రు లేదిచేసినా బిడ్డల మేలుకోసం చేస్తారు. నిన్నేదో చెట్టుకు కట్టిపెట్టుతూ, బలవంతంగా ఒప్పిస్తున్నా మనుకోకు. నీ నోటినుంచి నీ అంగీకారం వచ్చాకనే మేమూ వాళ్ళను రమ్మంటాము."

నిర్మల స్థిరంగా కూచుంది. ఆమె ముఖంలోని భావాల నర్థం చేసుకోవటం కష్టమైంది తల్లికి. నెమ్మదిగా లేచివెళ్ళింది. కొద్ది సేపటికి కవరుచేత పట్టుకొచ్చింది. అప్పుడు నిర్మల కిటికీలోంచి జోరుగా కురుస్తున్న వర్షాన్నవలోకిస్తూ పరధ్యానంగా ఉంది.

ఆమె పలుకరించలేదు. కూతురు చేతిలో కవరుపెట్టి వెళ్ళిపోయింది. కొన్ని నిమిషాలకు గానీ నిర్మల ఈ లోకంలోకి రాలేదు. చేతిలోని కవరును యాంత్రికంగా తెరచిచూచింది.

అందులోని ఫొటోను చూచి, చటుక్కున ఏ సందర్భంలో తన చేతిలోకి ఈ ఫొటో వచ్చిందో అర్థం చేసుకుంది.

విమానం దగ్గర ఎడమ చేతిమీద ఓవర్


నన్‌జన్‌గూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోతున్నదిన్నీ, నీ సరియైన చర్యను గురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయుతేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన విరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయితు 12 మాసములలోని నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచి చెడులు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము, తీర్థ యాత్రలు. వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధి నిక్షేపములు, లాటరీ, అకసాతు ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టంగా మాసవారీగా వ్రాసి రు. 1—4—0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. వి. పి.చార్జీలు ప్రత్యేకం. దుష్టగ్రహము లేమైనా వున్న యెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకం వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyotishi (A. W. 13) Jullunder City.

కోటు, కుడి చేతిలో బాగ్ పట్టుకుని ఠీవిగా నించున్న ఒక యువకుని ఫొటో అది.

వివాహం "అప్పుడే" వద్దని భీష్మించుకున్న సంగతి మరిచిపోయి ఆ ఫొటోవంక తదేక దృష్టితో చూచింది.

"ఎంతో అందంగా ఉన్నాడు కదక్కాయ్" అనుకుంటూ ప్రసాద్ వచ్చాడు. నిర్మల త్రొటుపాటుతో అరుణాంచితమైన ముఖాన్ని ప్రక్కకు తిప్పుకుంది.

"అక్కా—నీవు కాదనకు. ఇలాంటి ఛాన్సు వదలుకుంటే లాభంలేదు" అంది నళిని అక్క దగ్గర కూర్చుంటూ.

నిర్మల మౌనం దాల్చింది. ఆమె ఆలోచిస్తూ కిటికీలోంచి తెరపిల్లుతూన్న వర్షాన్ని అవలోకిస్తూ కూచుంది.

తల్లి వచ్చింది. ఆ గదిలోని నిశ్శబ్ద వాతావరణాన్ని చూచి ఆశ్చర్య పడింది. చిన్న వాళ్ళిద్దరూ గోలచేస్తూ కాబోయే బావను వర్ణిస్తూ మురిసిపోతుంటారని భావించింది కానీ......

నిర్మల ఏదో మాట్లాడేందుకు ముఖం తిప్పింది. ఆమె నోట్లోనుంచి మాట రాకముందే తల్లి అంది: "ఈ విషయం గూర్చి రేపు పోస్టువేళవరకూ మౌనం దాల్చితే బావుంటుంది—అని మీ నాన్నగారు చెప్పారు. అందుకని రేపటివరకు కాస్త ఓపిక పట్టండి—ఆ పోస్ట్ వేళవర కెందు కాగాలి? ఈ ఫొటో ఎవరు, ఎందుకు, ఎప్పుడు పంపారు? అని మీరు నన్నడిగినా నేను చెప్పలేను. ఒక్కటి మాత్రం తెలుసు. మీ నాన్నగారి చిన్ననాటి స్నేహితుడు రామారావు ప్లీడరు పంపారీ ఫొటోను. మిగతా విషయాలు మీ నాన్నగారు రేపటివరకు చెప్పదలుచుకోలేదు."

ముగ్గురూ వింతగా తల్లివైపు చూచారు. ఆమె తొణకలేదు. నిండుగా ఒక్క నవ్వు నవ్వి లేచి వెళ్ళిపోయింది.

ఆ గదిలో ఎవరూ మాట్లాడలేదు. సూది క్రిందపడినా వినిపించేటంత నిశ్శబ్దంగా ఉన్నా వారి హృదయాల్లో ఏదో ఆతృత, అశాంతి ఏర్పడింది. మరుసటి రోజు పండుగ ! ఎలా ఉంటుందో రేపు?

ఆ రోజు పండుగ. భోంచేసి అందరూ హాల్లో చేరారు. రవివర్మగారి చేతిలో ఆ ఫొటో, కవరు ఉన్నాయి. ఆ కవరు చాల పెద్దది. దాని నిండుగా కాగితాలు ఒత్తుగా వున్నాయి.

నిర్మల, నళిని, ప్రసాద్, శాంతమ్మలు చుట్టూ కూర్చుని ఆ లేఖలోని విషయాలను తెలిసికోవాలని ఆత్రంగా కాచుకుని ఉన్నారు.

ఆ కవరు విప్పుతూంటే రవివర్మగారి చేతులు తడబడినై. ఆ లేఖా పఠనంవల్ల సంతోషం గలుగుతుందో, దుఃఖం గలుగుతుందో—అనిఅతని హృదయం ఆందోళనతో నిండిపోయింది. "ఓ ఉత్తరమా, పాల ముంచుతావో నీట ముంచుతావో" అనుకుని లోపలి కాగితాలను బల్లమీద పరిచి చదవటం ప్రారంభించాడు.



ఆబూ పర్వతంమీది దిల్వారా దేవాలయంలో
కుడ్య శిల్ప సౌందర్యం

ఫోటో—ప్రభాకర్ మహాధిక్ (బొంబాయి—28)

శాంతమ్మ ముఖం ప్రశాంతంగా ఉంది. పిల్లలు మాత్రం తమ వదనాలలో భయాన్ని, భీరుత్వాన్ని వ్యక్తపరుస్తూ అధైర్యంగా చూస్తున్నారు.

"ప్రియమైన నా మిత్రుడు—రవివర్మకు" అని చదివి ఆయన ఆపు చేశాడు.

ఆ ఉత్తరాన్ని త్రిప్పి చివరిపేరు చూచాడు. "రాజు" అని ఉంది.

చటుక్కున అతని ముఖం ఆనందంతో విప్పారింది. తేలికపడిన హృదయంతో అన్నాడు భార్యతో: "నా స్నేహితుడు రాజు—విశాఖపట్నంలో—నీకు జ్ఞాపకంలేదూ? చిత్రకారుడు........"

శాంతమ్మ సంభ్రమాశ్చర్యాలతో అంది: "ఎందుకు జ్ఞాపకం లేదండీ—కళను ఉపాసించి దాని దివ్యసేవలో కళాత్మకమైన జీవనం గడిపి ప్రతిభావంతుడైనా—అపజయం పొందిన వారే కదూ? వారేనా రాసింది?" "నాంది—ప్రస్తావన లేకుండా ఈ లేఖ చదివితే మాకేమీ అర్థం కాదు" అంది నళిని.

"ముందు చదవండీ" శాంతమ్మ ఆత్రంగా అంది.

"అతను ఎవరు?" నిర్మల ప్రశ్నించింది.

"మీరు శాంతంగా వినండి. అంతా అర్థమౌతుంది. రాజు—రాజ్‌కుమార్ అసలు పేరు—మంచి చిత్రకారుడు. ఒక్కడే కొడుకు. ధనికుడు కానీ చిత్రలేఖనంలో నిమగ్నమై ఆస్తి రక్షించుకోలేకపోయాడు. కొన్నాళ్ళకు తిండికే కరువైంది. వస్తువులన్నీ అమ్మేశాడు. ఓ కూతురు, ఇద్దరు కొడుకులు, భార్యా, తనూ అష్టకష్టాల పాలైనారు. ఆ ఊళ్ళో మర్యాద దక్కదని బీదరికంతో వేరే ఊరెళ్ళిపోయాడు. ఆ తర్వాత అతని విషయం ఏమీ తెలియదు. ఇరవై సంవత్సరాల కతని లేఖను చదువుతున్నాను" అంటూ ప్రారంభించాడు.

"రవీ—

నేను నీకు గుర్తుకువచ్చానని నా దృఢ నమ్మకం. ఇరవై సంవత్సరాలలో గలిగిన మార్పులను తెలిసికొంటే సంభ్రమాశ్చర్యాలు కలుగక తప్పవు.

ఒకనాడు భగ్నహృదయుడనై, గర్భ దరిద్రుడనై విశాఖపట్నం వదిలి వెళ్ళిపోయాను.

కళ అందాన్ని చేకూర్చే సాధనాలలో ముఖ్యమైందన్న విషయం మరిచిపోరాదు. "ఆనందో బ్రహ్మ......" జ్ఞాపకాని కొస్తుంది. కళకు అమరత్వం వుంది. జరామరణాలు లేవు. హద్దులు లేవు. అనంతమైనదిన్నీ, అమేయమైందీను.

అలాంటి కళ నుపాసించి ధన్యుడిని కావాలనుకున్నాను. కళ ప్రయోజనాన్ని గుర్తించి అది వాస్తవిక దృష్టిలో ఏదో రూపంగా ఉప

## పండుగ బహుమతి

యోగపడగలదని తెలుసుకోగల మానవులు కొందరే. తెలుసుకోలేనివారి సంఖ్య ఎక్కువ. కాబట్టే అపజయం—అప్పుడు!

ప్రతి మానవుడూ తన దైనందిన ధర్మాన్ని నిర్వర్తిస్తూ జీవించే జీవనం నిర్మలమైంది, సరళమైంది. అందులోనే ఆ నం ద మం తా ఇమిడిఉంది. అటువంటి వారు కూడా కొద్దిమందే. వారి సంఖ్యలో చేరినవాడవు నీవు.

ప్రజలను ఆకర్షించే వింత శక్తి నీలో నిబిడీకృతమైంది. ఆ శక్తే నన్నూ, తదితరులనూ ఆకర్షించింది. వ్యక్తిగతంగా నీతో పరిచయం సంపాదించుకొన్నాక నీ స్నేహం ఎంతో వాంఛనీయమైందని తెలుసుకోగలిగాను. అదే విధంగా నా ఎడల నీవు ప్రవర్తించావు. నా హస్తలాఘవాన్ని గుర్తించి నాకు ఎంతో సహాయం చేశావు. ఆ సహాయం ఎన్నో విధాలుగా ఉంది. ధన రూపంగా నీవు చేసిన సహాయం నీ దృష్టిలో కొంచెమే అయినా అది నన్నెంత ఔన్నత్య స్థితికి తీసుకువచ్చిందో నీకు తెలియదు.

ఆత్మస్తుతి నింద్యం కదా? అదొక విధమైన ఆత్మవంచనయే. చేసీ చేయని ఘన కార్యాలను గూర్చి గొప్పగా ఆడంబరంగా చెప్పుకొని మెప్పు పొందాలని కాదు. కానీ ఈ సందర్భంలో నా కౌశలాన్ని, అంతర్హితంగా నాకళాత్మక ప్రవృత్తిని చెప్పుకోక తప్పదు.

విశాఖపట్నం వదిలాను. ఏకాంతంగా శాంతంగా జీవించాలని గంగానది తీరం చేరాను. తిండి, కట్టు, భాష, ప్రజలు వేరు. నా కదంతా క్రొత్తగా అగుపించింది. చిత్రకళను వృత్తిగా భావించి అక్కడి జమీందారుల చిత్రాలను రచించి జీవనం సాగించాను. ధనవంతులకు నా చిత్రాలను విక్రయించాను. ఆర్థికంగా నా స్థితి కొంతవరకు చక్కబడింది.

ఒకనాడు తలవని తలంపుగా రాంకోట జమీందారు చిత్రం గీయవలెనన్న కోర్కె జనించింది. ఆ కోర్కె పుట్టటమే తడవు ఆ అవకాశం లభించింది. నాలోని కళా నైపుణ్యాన్నంతా ఇమిడ్చి ఆ చిత్రం రెండు సంవత్సరాలు గీశాను. ఆ కాలంలో నాకూ, నా భార్యా బిడ్డలకూ పోషణ ఖర్చు వారే ఇచ్చారు.


మునుపు నా చిత్రాలలో కళా వితరణలో ప్రయత్నం తెలిసినప్పటికీ పరిపూర్ణత చేకూరలేదు. కానీ రాంకోట జమీందారు చిత్రంలో సంపూర్ణత కనబడింది—అని అనేక చిత్రకారులు తర్వాత అన్నారు.


ఆనాటినుండి నా జీవితంలో నూతన అధ్యాయం ప్రారంభమైంది. నా ప్రతిభను, హస్తలాఘవాన్ని గుర్తించి అనేక చోట్ల నా చిత్రాలను ప్రదర్శించారు. ఈ విషయం బహుశః నీకు క్రొత్తగా ఉండవచ్చు. "శ్రీ కుమార్" అనే మారు పేరుతో ఈ ప్రాంతంలో జీవిస్తున్నాను. ఆ "శ్రీ కుమార్" అనే చిత్రకారుడిని నేనే! ఇప్పుడు నా ప్రతిభ నీకు తెలిసేఉండవచ్చును.

విశాఖపట్నం వదిలిన ఐదు సంవత్సరాలకు నా కష్టాలన్నీ తీరి నేను ఆశించిన ఘనతను పొందగలిగాను.

అప్పుడు నీవు జ్ఞాపకాని కొచ్చావు. నీవెంత కష్ట జీవివి? నీ భార్య శాంతమ్మగారు కూడ నీవంటివారే. మీ ఇద్దరి దైనందిన జీవితం తలచుకుంటే ఆనందంతో హృదయం నిండిపోతుంది.

(తరువాయి 49 వ పేజీలో)



# పండుగ బహుమతి

## (12వ పేజీ తరువాయి)

మీ "రవీ మెడికల్ హాల్" అప్పుడు చాల చిన్న మందులషాపు. మీ ఇద్దరి కృషి అమోఘమైనది. స్త్రీ అయినా—శాంతమ్మ గారు ఆ చిన్న వయస్సులోనే నీకు చేదోడు వాదోడై ఆ షాపును పెద్దదిగా చేయటంలో సహాయపడ్డారు. మీ ఇద్దరి స్థిర సంకల్పమే మీ ఈ నాటి ఔన్నత్య స్థితికి కారణం. మీ ఇరువురి ఆధ్వర్యంక్రింద సంపాదించిన శిక్షణ చెప్పుకోదగినది. అట్టివారు ధన్యులు. అంతర్యంగా అట్టి శిక్షణ మీనుంచి నాకు లభించింది. స్వయంకృషి, న్యాయ పాలన, ప్రేమ మీలో మూర్తీభవించిఉన్నవి.

ఆ సమయంలో ఒకసారి ఆర్థికంగా నీ కెంతో కష్టం వాటిల్లింది. కానీ ఆర్థిక దారిద్ర్యం నైతిక పతనానికి గురికాలేదు. ఈ సత్యం నన్నీ గొప్ప స్థితికి తీసుకువచ్చింది. ఆ భావ సౌధంలోనుంచి బయటికి రాను నాకు ఇష్టంలేదు. ఆనాటి మీ జీవితం నా కాదర్శమైనది.

ఆ రోజు తిండిలేక అందరం అవస్థ పడుతున్నాము. నీ కున్న దానితో నా కిచ్చేందుకు నీవు కొంత ద్రవ్యాన్ని తెచ్చావు. నేను నీ దగ్గర నుంచి తీసుకోటాని కిష్టపడలేదు. నీ వెంతో బ్రతిమాలి ఆ డబ్బు నా చేతిలో బెట్టావు. అప్పుడు నేనొక చిత్రపటాన్ని నీకు అమ్మి నట్లుగా ఇచ్చేసి నీ డబ్బు తీసుకున్నాను.

ఆ చిత్రం అంత విశేషమైంది కాదు. బెస్తలు అల్లకల్లోలమైన సముద్రంలో చేపలు పట్టను ప్రయత్నించే దృశ్యమే. కానీ ఆ శ్రమ జీవులను చిత్రించటంతో నా భావ నిరూపణాశక్తి బయల్పడింది. ఆ చిత్రంలోని వర్ణ సంవిధానం, మిగతా చిత్రాల కాదర్శ మైనది. నా తూలికా విన్యాసంలోని అందం ప్రథమంగా అందులో బహిర్గతమైంది. చిత్రం పేరు "శ్రమ జీవులు". నీకు జ్ఞాపకం లేదేమో!

రాంకోట జమీందారు నా చిత్రాలను ఒక ప్రదర్శనంలో చూడటం తటస్థించింది. వారి దృష్టి ఆ చిత్రంపై బడింది—వెంటనే దాన్ని కొనేశారు. ఎంతకు? కొన్ని వేల రూపాయలకు.

ఆ చిత్రం నా దగ్గర కెలా వచ్చింది? నేను విశాఖపట్నం వదిలే రోజు ఆ చిత్రాన్ని నా కిచ్చే శావు. "నీ దగ్గరే ఉంచుకో రాజా—నా మందుల షాపు అభివృద్ధిపర్చుకోటమే నా ఆశయం. ఈ చిత్రంలో నీ అసమాన కౌశల్యాన్ని చూపావు. ఈ చిత్రం ఒకవేళ నీ భావి ఔన్నత్యానికి కారణం కావచ్చు......" అంటూ నీవు దాన్ని నా కిచ్చావు.

నేను దాన్ని తీసుకొన్నానే గానీ—అది నా స్వంతము అని అనుకోలేదు. నీవు దాన్ని నా దగ్గర వుంచావు అని భావించాను. నాకు తెలుసు—ఆ చిత్రంలో నిస్వాభావిక అంశాల నెంత స్పష్టంగా చిత్రించానో—వర్ణ కలయిక కన్నుల కెంత ఇంపు గొల్పుతుందో. అది నీ కిచ్చాను. తిరిగి దాన్ని నా కిచ్చేశావు. కానీ, అది నా దగ్గరున్నా నీదే—

ఆ చిత్రాన్ని గూర్చి ఇంత వ్రాత లేమిటి? అనుకుంటున్నావా?

ఆ చిత్రం అమ్ముడు పోయినంత మూల్యానికి ఆ కాలంలో నా ఇతర చిత్రా లేవీ అమ్మకం కాలేదు. కొన్నిసార్లు నా ఖర్చుకు తగినంత ధనం నా చేతిలో లేకపోయింది. ఆ తర్వాత ఐదు సంవత్సరాలవరకు నా చిత్రాలను కొన్నవారే లేరు. తిరిగి దారిద్ర్యానికి లోనైపోయాను—ఎందుకంటావా?

రాంకోట జమీందారు నాకు కొంత భూమి ఇచ్చాడు. నీకు తెలుసుగా—విశాఖపట్నంలో నా అజాగ్రతవల్లనే ధనాన్నంతా కోల్పోయానని? అలాగే అయింది. అనావృష్టి, అతివృష్టి, గంగా నది ప్రవాహం దారిమారటంవల్ల, ఇతర కారణాల వల్ల అనేక కష్టాల పాలయ్యాను.

కానీ నీ కిచ్చిన చిత్రం "శ్రమజీవులు" వలన వచ్చిన డబ్బును ముట్టలేదు. అది నీది. దాన్ని నీకే అప్పగించాలి. దాన్ని వాడుకుని ఆత్మ వంచన చేసుకోదలచుకోలేదు. మొట్ట మొదటినుంచి ఆ చిత్రం "నీది" అనే భావం నాలో నాటుకుపోయింది. కష్ట సమయాల్లో ఆ డబ్బు వాడుకోవాలనే భావన కలిగేది గానీ, దాన్ని జయించగలిగాను.

ఆ చిత్రాన్ని అమ్మిన తరువాత నీ విషయం ఎప్పటికప్పుడు తెలుసుకునేవాడిని. నిర్మల తర్వాత ప్రసాద్, నళినిల జననం—మీ ఇరువురి కృషి, అనేక పెద్ద పెద్ద నగరాలలో మీ షాపు బ్రాంచీలు స్థాపించబడటం—చివరికి కొన్ని మందులు తయారుచేసే "రవీ కంపెనీ" స్థాపన అన్నీ తెలుసుకున్నాను. ఎవరి ద్వారా? అని అడక్కు. తెలుసుకోవాలన్న కోర్కె ఉంటే—మార్గా లెన్నో ఉన్నాయి.

సరే. రవీ, నీ కిప్పు డెన్నో ప్రశ్నలు అడగాలని లేదూ? "నా కష్టా లెరిగినవాడవు. ఆ డబ్బు వెంటనే ఎందుకు నాకు పంపలేదు? నాది నాకు అప్పుడే ఎందు కివ్వలేదు?" అని ప్రశ్నిస్తావని నాకు తెలుసు—

చెబుతాను—సావధానంగా విను.

అప్పుడు నిర్మల చిన్నది. ఒక రోజు 'లాజా మామా బొమ్మ కావాలి' అంటూ వచ్చింది. ఏదో చిత్రం సృష్టిస్తున్నాను. ఎంతో పనిఉంది. కానీ పసిదాని కోర్కె కాదనలేకపోయాను. చిన్న కాగితం తీసికొని, తనంత వయసుగల అమ్మాయిని గీసిచ్చాను. క్షణంసేపు దాన్ని చూచింది. నేను వెంటనే రంగులను కలపటంలో బిడ్డను చూడలేదు. కొన్ని క్షణాలకు చూద్దును గదా—నేను గీచిన బొమ్మను చింపే



"మాస్టూ కూర్చుంటే స్కూలుకు ఆలస్యం అవుతుంది; మాస్టారు కొడతారు; వెంటనే సంతకం చేసేయి నాన్నా!"

చిత్రం—ఎస్. రత్నాకర్ (దాచారం)


సింది. నా గుండె చివుక్కుమన్నది. ఆ లేత హృదయాన్ని నొప్పించానేమో అనుకుని 'బాగా లేదా బొమ్మ—నిర్మలా' అన్నాను. కానీ పాప దృష్టి నా మీద లేదు. నేను గీస్తున్న బొమ్మ మీదికి పోయింది.

"లాజామామా నేనూ గీత్తాను" అన్నది.

ఆమె కోర్కె తీర్చాలిగా— కాగితం పెన్సిలు ఇచ్చాను. కాళ్ళు ఎడంగా చాపుకుని మధ్యలో కాగితం పెట్టి—వంగి గీస్తూంది. ఆత్రంకొద్దీ వెనకాతలగా వెళ్ళి వంగి చూచాను. ముందు చిన్న సున్నా గీచింది. తర్వాత క్రింద మరొక సున్నా. క్రింది సున్నా క్రింద రెండు గీతలు నిలువుగా—పై సున్నాకు అటూ, ఇటూ అడ్డంగా గీతలు రెండు. అప్పటికి బొమ్మ అయిపోయింది. తల పొట్టే, కాళ్ళూ చేతులూ—పై సున్నాలో రెండు చిన్న సున్నాలు—అంటే కళ్ళు కాబోలు. క్షణంసేపు మౌనంగా దాన్ని చూచింది. నెమ్మదిగా నేను వెళ్ళిపోయాను. తన పని పూర్తయింది. కాగితం పుచ్చుకుని, గబ గబ వచ్చి బొమ్మ చూపుతూ "లాజామామా నేను గీచాను" అంది. "నిజంగా నీవే గీచావా అమ్మా?" అన్నా ఆశ్చర్యంతో. "నేనే గీచాను" అంది బడాయిగా.

ఆమె ముఖంలోకి చూచాను. ఎంత తృప్తి! తనే గీచిందన్న అహంకారం—గర్వం—ముఖం ఆనందంతో విప్పారి నూతనోత్తేజంతో నిండి ఉంది.

ఆ బొమ్మను పుచ్చుకుని పరుగెత్తి వెళ్ళిపోయింది. బహుశః అందరికీ చూపటానికి కాబోలు. ఎందుకు చూపకూడదూ! అది ఆమె స్వంతం. తనే సృష్టించింది. తన ప్రతిభను బయల్పరిచింది. దాన్ని తనేమైనా చేసుకోవచ్చు. తనకు తోచితే మరొక రెండు కాళ్ళు, రెండు చేతులు చేర్చవచ్చు. పై సున్నామీద వెంట్రుకలంటూ ఎన్నో గీతలు గీయవచ్చు. తన నెవరూ శాసించక్కర్లేదు. దానిపై సర్వ



గోకుల విహారం (విజయవాడ) ఫోటో—పి. వీరయ్య (సికిందరాబాదు)

పొక్కులూ తననే.

మరుసటి రోజు మళ్ళీ వచ్చింది. బొమ్మ గీచిన కాగితాన్ని పట్టుకువచ్చింది. బాగా మాసిపోయి పాతబడిపోయింది. ఈ సంఘటన జ్ఞాపకార్థం ఆ బొమ్మను నా కిమ్మని అడిగాను. "మీకు కావాలా?" అని ఏదో అయిష్టంతో ఇచ్చింది. దాన్ని ఎడ బాయటం తన కెంతో కష్టంగా ఉంది కాబోలు.

ఈ లేఖ రాస్తూంటే ఆనాటి బొమ్మ నా ఎదురుగా ఉంది. నిర్మల తల్లి—నాకో గొప్ప పాఠం నేర్పింది.

అదేమిటని అడక్కు రవీ—నీవే తెలిసి కొంటావు.

అప్పుడు నేను పదహారేండ్లవాడిని. చిత్ర కారుణ్ణి కావాలన్న కోర్కెతో ఉన్నట్లు మా నాన్నతో అన్నాను. చిత్రకారుడుగా జీవితం విజయవంతం కాదంటూ చాల రోజులు చెప్పి చూచారు. కానీ నా నిర్ణయానికి తిరుగులేక పోయింది.

పారిస్‌నుంచి నాన్న కొన్ని ఆర్ట్ క్యాట లాగులు తెప్పించారు. మన సంప్రదాయానికి భిన్నమైనవే అయినా మానవ రూపం, వర్ణ సంవిధానం అతి సూక్ష్మంగా తెలిసికొనేందుకు తెప్పించి కొన్ని రీముల కాగితాలమీద వాటిని కాపీ చేశాను.

అది పూర్తయ్యాక మనదేశ వర్ణ చిత్రాలను పరీక్షించి గీయను ప్రారంభించాను. కాంగ్రా చిత్రకళపై ఎక్కువ అభిరుచి కలిగింది. ఈ

## పండుగ బహుమతి

పద్ధతి ననుసరించి రాధా కృష్ణులు, పల్లెవారు ఇత్యాదులు చిత్రాలు గీచాను. రవివర్మగారి చిత్రాలను అదే మోస్తరులో కాపీ చేశాను. కానీ, నాకు తృప్తి లేకపోయింది. అవేవీ నావి కావు. భావం కానీ, రూపంగానీ, వర్ణ కలయికగానీ, ఆ తూలికా విన్యాసపు తీరుగానీ, రూపకల్పన ఏదీ కూడా "నాది" కాక పోయింది. అందులో నా హస్తవాసి ఏమీ అగుపించలేదు. నా ముందున్న చిత్రకారుల సృష్టి నాముందున్నట్లుంది. వ్యక్తిగతంగా నాకే ప్రాముఖ్యం లేదు ఆ బొమ్మల్లో.

ఏదో నిరాశ. అలా వీలుకాదని ఒక రోజు "శ్రమ జీవులు" సృష్టించాను. అది ఏ కళా కారుని చిత్రాన్నిగాని అనుసరించి గీచిందికాదు.

ఆ చిత్రాన్ని పూరించిన తర్వాత నా ఆనం దాని కంతులేదు. నేనూ చిత్రించగలనన్న దృఢ నమ్మకం నాలో కలిగింది. నాలో నిబిడీ కృతమైన అంతర్హిత శక్తి ఒక్కసారి బయ ల్పడినట్లయింది. అప్పటికి నాకు తృప్తిగలిగింది. నా స్వంత మనిపించుకోగల చిత్రాన్ని నిర్మిం చాను. అప్పుడు నాలో కలిగిన భావం, సంతో షం, అహంకారం బహుశః నిర్మల కొన్నాళ్ళకు అనుభవించిందేమో!

ఇది నా ముప్పయి ఒకటో సంవత్సరం జరిగిన సంఘటన.

ఇదంతా చదువుతూంటే విసుగ్గా ఉందేమో ఇంకొంత ఓపిక పట్టాలి.

నీవు ఒకసారి మందులషాపును పోగొట్టు కునేటంత కష్ట పరిస్థితికి వచ్చావు. జ్ఞాపకం ఉంది కదూ? ఒక రోజు నా దగ్గరకు వచ్చి ఎంతో దుఃఖించావు. అప్పుడు నాతో ఒక మాటన్నావు—"మా మామగారు కొంత సాయం చేస్తానన్నారు. గానీ తీసుకోవాలని లేదు నాకు".

"ఎందుకు?" అని అడిగాను. ఏమని జవాబిచ్చావో నీకూ గుర్తుందనుకుంటాను. అయినా ఓసారి సింహావలోకనం చేద్దాము. "ఆ డబ్బు తీసుకోవటం నా కిష్టంలేదు. అది నా ఔన్నత్యానికి కారణం కావచ్చు; కాక పోవచ్చు. విజయం పొందానా—మేము సాయం చేయబట్టి ఇంతటి స్థితికి వచ్చాడు; సకా లానికి మా డబ్బు అందబట్టి ఇంత ఫలితం దక్కింది—అంటారు. అపజయం పొందానా— మా డబ్బంతా దండుగ జేశాడు. ఎంతో ఇర కాటంలో ఉండి సాయం చేశాము. అంతా చేతకాని తనం—వద్దంటే వింటేనా?...... ఇలాంటి అపవాదులు వస్తాయి.

"మా స్వయంకృషితో మేమున్నత స్థితికి వస్తే మా కదే తృప్తి. ఒకరికి భయపడ నవసరం లేదు. వారి మాట వినమూ అవసరం లేదు. మా జయాపజయాలను తూచి చూచి న్యాయాన్యాయాలను విచారణ చేసేవారు లేరన్న మన స్థైర్యం ఉంటేనే ఘనకార్య సాధనకై పూనుకునే స్వభావం నాది. ఒకరిని మెప్పించాలని లేని పోని బాధలు పడటం దేనికి? వారి డబ్బు తీసికుని వారి మాట వినకపోతే 'పెద్దల' మాటలు చెవిని పెట్టని మూర్ఖుడనైపోనూ!....ఎంతైనా నాకై నేనే కష్టించి నా షాపు నిలబెట్టుకోవాలి—అప్పుడే నా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టుకోగలను..." అంటూ ఈ ధోరణిలో చాలసేపు ప్రసం గించావు.

ఆ తీరులో నీవు మాట్లాడుతూంటే నా కెంతో ఆశ్చర్యం వేసింది. ఆ క్షణంలో డబ్బు నీ కెంతో అవసరమైనప్పటికీ నీ అలక్ష్యం చూచి ప్రథమంలో నవ్వినంత పని చేశాను. నీవు విశదపరిచిన తర్వాత అంతకుమించి నీవు ఏమీ చేయలేవని తెలుసుకున్నాను. నీ దృఢ సంకల్పం నన్ను చకితుణ్ణి చేసింది. ఆనాటి నీ సంకల్పం నా కాదర్శమైంది. అందుకే ఈ నాటివరకూ నే నెవరికీ ఏ రూపంలోనూ ఏమీ అచ్చిలేను.

అందుకే రవీ., అప్పుడు నీకు డబ్బు పంపలేదు.

బహుశః నీ కిప్పుడు బోధపడి ఉంటుంది. ఈ చిత్రం అమ్మకం తర్వాత నీ వెంతో క్లిష్ట పరిస్థితుల్లో చిక్కుకున్నావని తెలుసు. వెంటనే డబ్బు పంపాలనుకున్నాను. కానీ, ఎందుకో పంప లేకపోయాను. నీవు శ్రమించి పని చేసేవాడివి— ఫలితం దక్కకపోదు. నీలాటివారిని భగ వంతుడు మరిచిపోడు. మంచి రోజులు

రాకపోవు. తప్పక నీ కాళ్ళమీద నీవు నిలబడే క్షమత వస్తుందన్న దృఢ విశ్వాసం నిర్పడింది నాలో.

నీ కంపెనీని ఒక్కసారి చూడు! ప్రతి రాయి, ఇటుక, ఇసుక రేణువు నీవే—నీ స్వయంకృషితో కట్టిన వవి. వాటిని చూస్తుంటే నీలోని ప్రతి రక్త బిందువూ గర్వంతో ఉప్పొంగదూ? చిత్రకారుడు కుంచెతో స్వేచ్ఛగా తన ఇచ్ఛవచ్చిన రూపాన్ని చిత్రించను ఎంతటి హక్కుందో—అంతటి స్వేచ్ఛ నీ వ్యాపారంలో నీకూ లేదూ? నిన్ను ఎదిరించ నెవరికి అధికారం లేదు. ఇంతటి స్వేచ్ఛ—నిజంగా ఆనాడు వేరేవారి దగ్గరనుంచి డబ్బును తీసుకున్నా— నే నిచ్చిన చిత్రాన్ని అమ్మిన డబ్బువల్లనైనా—వచ్చేదా?

లేదు.

నీ ప్రశ్నకు జవాబు లభించింది కదూ?

ప్రస్తుతం "రాజ్‌ఘట్" అనే పల్లెలో ఉన్నాను. గంగాతీరంలోని చిన్న పల్లె. అలీఘర్ సామీప్యంలో. ఒక కూతురు ఇద్దరు కొడుకులు అందర్నీ చూచావు.

విజయ్ అమెరికాలో స్కాలర్‌షిప్‌మీద ఎం. ఎస్‌సి. చదివి, టెక్నికల్ ట్రైనింగ్‌లు ఏవేవోచేసి ప్రస్తుతం బొంబాయిలో "అశోక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్"లో అసిస్టెంట్ డైరెక్టరుగా ఉద్యోగంలో ప్రవేశించి అప్పుడే ఏడాది దాటింది. నా పలుకుబడికొద్దీ వాడికి చాల త్వరగా ఉద్యోగం దొరికింది.

దీపావళి రోజున బహుశః ఈ లేఖ చేరితే రేపు మీరు విజయ్‌ను చూస్తారు.

నిర్మలను నా కోడలుగా చేసికోవాలని ఎంతో కోర్కెగా ఉంది. రేపు విజయ్ బొంబాయి నుంచి వస్తాడు. మమ్మల్ని నిరాశపర్చ రనుకుంటాను.


మన స్నేహితుడు రామారావు ప్లీడరు ఆధ్వర్యాన ఈ కార్యక్రమం నడుపుతున్నా. ముందుగా రావు, ఫోటో పంపి, మరుసటి రోజుదాకా ఇంకో కబురుకోసం నిరీక్షింపజేసి, మూడవ రోజు ఒక వ్యక్తికోసం ఎదురు చూడటం — ఈ కాలం లాయర్లు ఇలాంటి వేవో కల్పనలు చేస్తారు. మీ గురించి రావే ఎప్పటికప్పుడు నా కన్నివిషయాలూ తెలియపర్చేవాడు.

రేపు మీకు రామారావు డబ్బుకూడ అందచేస్తాడు. ఈ పండుగ రోజుల్లో, మరి, బహుమతిగా విజయ్‌ను స్వీకరించి.....మాకు నిర్మలను కోడలుగా అనుగ్రహిస్తారో లేక రామారావు ఇచ్చే డబ్బునే గ్రహిస్తారో? ఆ డబ్బు నా బహుమతి అనటానికి వీలులేదు. అందుకే 'విజయ్'ను ఇస్తున్నాను.

శాంతమ్మ చెల్లికి నా నమస్కృతులు.

పిల్లలకు నా ఆశీస్సులు.

ఇట్లు,
మిత్రుడు
'రాజు.'"



మహాబలిపురంలో కుడ్యశిల్పం ఫోటో—ఎస్. వి. కె. మధుసూదనరావు

రవివర్మ లేఖను మడిచి కవరులో పెట్టాడు. ఆర్ద్రపూరిత నయనాల నెత్తి భార్యవైపు, బిడ్డలవైపు మార్చి మార్చి చూచాడు. శాంతమ్మ పమిట కొంగుతో కళ్ళు ఒత్తుకుంటూంది. పిల్లలు మౌనంగా తండ్రివైపు చూస్తున్నారు.

రవివర్మ చూపు నిర్మలపై బడింది.

"నీకు రాజు జ్ఞాపకమున్నాడా అమ్మా?" అన్నాడు.

"లేరు నాన్నా—కానీ ఇంత విన్నాక ఏదో కొస్త గుర్తుకువచ్చినట్లుంది గానీ.....ఏమో.... సమంగా తెలియదు" అంటూ నసిగింది.

"ఏమండీ—మరి డబ్బు తీసుకుంటారా?" శాంతమ్మ గబుక్కున అడిగింది.

అతను సాలోచనగా అన్నాడు: "తీసుకోవాలి. డబ్బు నెన్ని విధాలుగా ఖర్చు పెట్టలేము?"

మళ్ళీ గదిలో మౌనం. కొంతసేపటికి ప్రసాద్ అన్నాడు: "నాన్నా, ఒకవేళ అప్పుడు గాని డబ్బు ఇచ్చినట్లయితే పుచ్చుకునే వాడివేనా?"

కొడుకు ప్రశ్నకు చిరునవ్వు నవ్వి అన్నారు. "అదే నేనూ ఆలోచిస్తున్నాను. డబ్బు రాజుకు కూడా అవసరమైనదే అని బహుశః తీసికునే వాడిని కాదు. తన దగ్గరున్న డబ్బును ఎలాగో నాకు సాయం చేయాలన్న మిషతో ఈ చిత్రపటాన్ని అమ్మటంవల్ల వచ్చిందంటూ పంపాడన్న అపనమ్మకంతో మరీ ఖచ్చితంగా పుచ్చుకోకుండా ఉండేవాడిని."

"నాన్నా మరి బహుమతి మాటేమిటి?" అంది నళిని కొంటెగా అక్కవైపు చూస్తూ.

"ఆ మాట నన్నడుగుతా వేంతల్లీ? విజయ్‌ను స్వీకరించి, నిర్మలను ఇవ్వాలని చాల కుతూహలంగా ఉంది గానీ నిర్మల తల్లి ఏమంటుందో?"

నిర్మల ముఖం సంధ్యారుణ కాంతులను చిమ్ముతూంటే, సిగ్గుతో గది విడిచి నెమ్మదిగా వెళ్ళబోయింది. కాని నళిని వెళ్ళనివ్వలేదు. కొన్ని క్షణాలైనా గడవలేదు. అప్పుడే నిర్మల ఆలోచనలనుపరిశీలించినట్లు చేసి అంది: "నాన్నా, అమ్మా, విజయ్ బావను అక్క తప్పకుండా చేసుకుంటుందట."

"అని నీతో అనిం దేమిటి?" ప్రసాద్ ఎదురు ప్రశ్న వేశాడు.

"అవును. కావలిస్తే అక్కాయ్‌నుఅడుగు."

"అవునా అక్కయ్యా?"

నిర్మల మౌనంగా నళినివైపు చూచింది.

"చెప్పాలి నిర్మలా. నీ యిష్టం చెబితేనే మేము రేపు అబ్బాయిని మనస్ఫూర్తిగా ఆహ్వానించగలము" అని శాంతమ్మగా రన్నారు.

నిర్మల మెల్లగా "అలాగే" అంది.

నళిని ప్రసాద్‌లు చప్పట్లు చరుస్తూ "అలాగే", "అలాగే" అంటూ గోల చేశారు.

"ఊరుకోండ్రా— రేపుగూడ ఇలాగే అల్లరి చేశారంటే—అమ్మయ్యో రాక్షసుల్లాంటి మరదలూ, బావమరిదీ—అని పాపం అబ్బాయి వెళ్ళిపోగలడు" అంది శాంతమ్మ నవ్వుతూ.

☆